बैंक ऑफ़ इंडिया బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

అమీర్‌పేట్ శాఖ, షాప్ నం. 4,
నాగసూరి ప్లాజా, ఆదిత్య ఎన్‌క్లేవ్ ఎదురుగా
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038

స్వాధీనతా ప్రకటన

దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 14,74,25,201.95 (పద్నాలుగు కోట్ల డెబ్బయి నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** సంవత్సరానికి 10.55% వంతున వడ్డీ ప్లస్ 15-04-2024 నుండి వర్తింపుతో డిఫాల్ట్ మొత్తంపై సంవత్సరానికి 2% వంతున అపరాధ వడ్డీ ప్లస్ నెలవారి వాయిదాలతో హౌసింగ్ లోన్‌పై వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలు: శ్రీ ముత్తంశెట్టి క్రిష్ణారావు తండ్రి స్వర్గీయ ముత్తంశెట్టి వెంకటనారాయణ, శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల భర్త ముత్తంశెట్టి క్రిష్ణారావు, శ్రీ ముత్తంశెట్టి సుమేధ్ యగ్ని తండ్రి ముత్తంశెట్టి క్రిష్ణారావు మరియు కుమారి ముత్తంశెట్టి అఖిల తండ్రి ముత్తంశెట్టి క్రిష్ణారావు** లను కోరుతూ 30.04.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీతలు **శ్రీ ముత్తంశెట్టి క్రిష్ణారావు తండ్రి స్వర్గీయ ముత్తంశెట్టి వెంకటనారాయణ, శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల భర్త ముత్తంశెట్టి క్రిష్ణారావు, శ్రీ ముత్తంశెట్టి సుమేధ్ యగ్ని తండ్రి ముత్తంశెట్టి క్రిష్ణారావు మరియు కుమారి ముత్తంశెట్టి అఖిల తండ్రి ముత్తంశెట్టి క్రిష్ణారావు** సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **03 జూలై, 2024న** స్వాధీనం చేసుకున్నారని వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 14,74,25,201.95 (పద్నాలుగు కోట్ల డెబ్బయి నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ఒక్క రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, బుద్వేల్ గ్రామం వద్ద గల, సర్వే నెం.లు 268, 277(పార్ట్), 278(పార్ట్) మరియు 279(పార్ట్)లో, 27-10-2015 తేదీనాటి ఫైల్ నెం.9883/02/03/2015/HOలో పర్మిట్ నెం.45943/HO/SZ/Cir-6/2015 ద్వారా కవర్ చేయబడిన, ''గ్రీన్ వాక్ వేస్''గా పేరొందిన లేఅవుట్‌లో భాగంగా ఏర్పడిన, 3000 చ.గజాలు విస్తీర్ణపు మొత్తంలో, ప్లాట్ నెం.6 మరియు 7పై గల, 30470 చ.అ. ప్లింత్ ఏరియాతో మున్సిపల్ నెం.1-9-375/GWW/7 (PTIN No.1060103435) కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ + మూడు పై అంతస్తులు గల నివాస బిల్డింగ్ కలిగిన స్థిరాస్తి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ఏరియా, **దక్షిణం:** ప్లాట్ నెం.8, **తూర్పు:** ఖాళీ ఏరియా మరియు ప్లాట్ నెం.15, **పడమర:** 40' వెడల్పు రోడ్.

తేది: 03-07-2024 సం/- (బి.మాధవ) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నగరం వైపు.. నేరగాళ్ల చూపు

శివారుల్లో సంచరిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలు

సిటీబ్యూరో, జూలై 8 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోకి అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు చొరబడ్డాయి. శివారుల్లోని కాలనీల్లో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ.. దొంగతనాలకు పాల్పడుతున్నాయి. ఒకపక్క దొంగతనాలు.. మరోపక్క దోపిడీలు, స్నాచింగ్‌లు ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గతంలో అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్ వైపు చూడాలంటే భయపడేవి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈజీగా నగరంలోకి వచ్చేస్తూ.. సునాయసంగా దొంగతనాలు, దోపిడీలు చేసుకొని పారిపోతున్నారు. ఆ ముఠాల ఆచూకీ కూడా పోలీసులు గుర్తించలేని పరిస్థితిలో ఉన్నారు. శివారుల్లో గతంలో 'ధార్' చడ్డీ గ్యాంగ్‌లు, సిటీలో 'చుడీదార్' గ్యాంగులు హల్‌చల్ చేశాయి. ఇటీవల నల్గొండ పోలీసులు పార్థీ గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. ఇవన్నీ ఇతర రాష్ట్రాల ముఠాలే. తాజాగా, నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలోని రెండు విల్లాల్లో చోరీ జరిగింది. గేటెడ్ కమ్యూనిటీలో భద్రత, వసతులు బాగుంటాయనే ఉద్దేశంతోనే ధర ఎక్కువైనా విల్లాలు, ఫ్లాట్‌లు చాలా మంది కొనుగోలు చేస్తారు. ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీల భద్రత అయోమయంగా మారింది. గేటెడ్ కమ్యూనిటీలు తమ సొంత సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం, వాళ్లకు భద్రత పరంగా ఎలాంటి అవగాహన లేకపోవడంతో కొన్ని చోట్ల దొంగలు సునాయసంగా గేటెడ్ కమ్యూనిటీల్లోకి చొరబడుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్నాయి.. మన భద్రతకు ఢోకా లేదన్నట్లుగా వ్యవహరిస్తూ డొల్లగా ఉండే సెక్యూరిటీని ఏర్పాటు చేసుకుంటుంటారు. దీంతో దొంగలు తమ చేతి వాటాన్ని చూపిస్తున్నారు. దొంగతనం జరిగిన తరువాత సీసీ కెమెరాలను చూస్తున్నారు. విషయం పోలీసులకు చేరేలోపే దొంగలు సరిహద్దులు దాటుతున్నారు.

అంతర్రాష్ట్ర ముఠా పనే..!

గతంలో హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన దొంగతనాన్ని ధార్ గ్యాంగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే, శివారులో చెడ్డీ గ్యాంగ్ కూడా హల్‌చల్ చేసింది. నగర నడిబొడ్డున చుడీదార్ గ్యాంగ్ కూడా చోరీలు చేసింది. ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీలోకి చొరబడ్డ కొత్త గ్యాంగ్.. భారీగా దొంగతనానికి పాల్పడింది. తాజాగా.. జరిగిన దొంగతనం కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఈ గ్యాంగ్ వివరాలు తెలుసుకుంటున్నామని, అంతర్రాష్ట్ర ముఠాగానే భావిస్తున్నామన్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినా.. ప్రయోజనం లేదు.

నాడు 24 గంటల్లోనే..

గత ప్రభుత్వ హయాంలో ఏదైనా దొంగతనం జరిగిందంటే 24 గంటల్లోనే నిందితులను గుర్తించి.. 48 గంటల్లోపు ఆ నిందితులను పట్టుకునేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. కనీసం దొంగతనం ఎవరు చేశారనే విషయాన్ని కూడా గుర్తించలేని పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలో దొంగతనం జరిగిన తీరును పరిశీలించి.. నగర వ్యాప్తంగా ఉన్న సీసీ కెమెరాల నెట్‌వర్క్ సహాయంతో నిందితులకు సంబంధించిన ఆధారాలను సేకరించి, ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నిందితులను పట్టుకునేవారు. ఇలా సమాంతరంగా పనిచేస్తూ అంతర్రాష్ట్ర దొంగల ముఠాలకు ముచ్చెమటలు పట్టించారు.

నేడు ఆ పరిస్థితి లేదు..

నేడు అదే పోలీసులు నిద్రావస్థలో ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితులతోనే అంతర్రాష్ట్ర ముఠాలు తిరిగి యాక్టివేట్ అవుతూ.. హైదరాబాద్ వైపు చూస్తున్నాయనే చర్చ సైతం జరుగుతోంది. నేరాలు జరగకుండా కట్టడి చేయడం, జరిగినా 24 గంటల్లోనే ఆ నేరస్తులను పట్టుకోవాలనే లక్ష్యంతో గతంలో పనిచేశారు. ప్రజల్లో భద్రతపై భరోసా కల్పించారు. నేడు పోలీసులు అదే తీరుగా పని చేయాల్సిన అవసరం ఉందంటూ ప్రజలు కోరుతున్నారు.

పగలైనా రాత్రైనా ట్రాఫిక్ చిక్కులే

రాను రానూ నగర ట్రాఫిక్‌పై పోలీసుల పర్యవేక్షణ సన్నగిల్లుతున్నది. పగలైనా రాత్రైనా ఏ రోడ్డైనా ట్రాఫిక్ ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం ఉదయం టెలిఫోన్ భవన్ వద్ద, సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద వాహనాలు నెమ్మదిగా ప్రయాణిస్తున్న దృశ్యం

బైక్ దొంగలు పట్టుబడ్డారు

ముగ్గురి అరెస్టు..
16 వాహనాలు స్వాధీనం
వివరాలు వెల్లడించిన మాదాపూర్ ఏడీసీపీ జయరాం

వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏడీసీపీ జయరాం, ఏసీపీ శ్రీకాంత్, సీఐ ఆంజనేయులు

శేరిలింగంపల్లి, జూలై 8: అపార్టుమెంట్లు, హాస్టళ్ల ముందు పార్క్‌చేసి ఉన్న ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ముగ్గురు నిందితులను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్దనుంచి రూ.35 లక్షలు విలువ చేసే 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాం వివరాలు వెల్లడించారు. ఏపీకి చెందిన దేవకిశోర్ (20) కొండాపూర్‌లో ఉంటూ.. బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన కడియాల వీరవెంకట సత్యనారాయణ (21) గతంలో స్విగ్గీలో డెలివరీ బాయ్‌గా పనిచేసి, ప్రస్తుతం కొండాపూర్‌లో ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కృష్ణ జిల్లాకు బాలే దిలీప్ (19).. ఈ ముగ్గురు సహా మరో ఇద్దరు మైనర్లతో కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ఐదుగురు రెండు బృందాలు విడిపోయి.. అపార్టుమెంట్లు, హాస్టళ్ల ముందు పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్రవాహనాలపై రెక్కీ నిర్వహిస్తారు. సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న వాహనాల హ్యాండిల్ లాక్ పగలగొట్టి వెళ్లిపోతారు. కొద్ది సేపటి తర్వాత మరో బృందం వచ్చి సదరు వాహనాన్ని తీసుకొని కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని ఓ గోదాంకు తరలిస్తారు. చోరీ చేసిన వాహనాలకు దేవకిశోర్ నకిలీ కీస్ తయారు చేస్తాడు. ఈ తరహాలో గత రెండు నెలలుగా గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో 6, కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలో 8, మాదాపూర్, మియాపూర్ పరిధిలో ఒక్కో వాహనం.. మొత్తం 16 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. చోరీ చేసిన బైక్‌లను గోదాం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రావులపాలెంకు తరలించి విక్రయించేందుకు పథకం రచించారు. రాఘవేంద్రకాలనీలో వాహనాల తనిఖీ చేస్తుండగా.. గచ్చిబౌలి పోలీసులకు దేవకిశోర్ నంబర్ ప్లేట్ లేని వాహనంపై వెళ్తూ పట్టుబడ్డాడు. సరైన పత్రాలు చూపకుండా.. పొంతనలేని సమాధానమివ్వడంతో అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. గోడౌన్ నుంచి రూ.35 లక్షలు విలువ చేసే 16 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు దేవకిశోర్, సత్యనారాయణ, దిలీప్‌ను అరెస్టు చేశారు. మరో ఇద్దరు మైనర్లకు నోటీసులిచ్చి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు మాదాపూర్ ఏడీసీపీ జయరాం తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ సమావేశంలో మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ బి.ఆంజనేయులు, డీఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా ప్రమాణాలు ప్రశంసనీయం: లెఫ్టినెంట్ జనరల్

బొల్లారం, జూలై 8: ఈఎంఈ -1 కేంద్రంలో శిక్షణా ప్రమాణాలు ప్రశంసనీయమని లెఫ్టినెంట్ జనరల్ సిదానా అన్నారు. భారత సైన్యానికి కార్ప్స్ అసాధారమైన రీతిలో ఇంజినీరింగ్ రంగం మద్దతునిస్తుందని, కార్ప్స్ జెండాను సగర్వంగా ఎగురవేసేందుకు అన్ని స్థాయిల సిబ్బంది ఆధునిక సాంకేతికతను, కఠినమైన శిక్షణను స్వీకరించాలని సూచించారు. సోమవారం బొల్లారం 1 ఈఎంఈ కేంద్రంగా ప్రత్యేక సైనిక్ సమ్మేళన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెఫ్టినెంట్ జనరల్ సిదానా (సీనియర్ కల్నల్ కమాండెంట్) హాజరయ్యారు. ఈ సందర్భంగా 1 ఈఎంఈ కేంద్రంలో అమర సైనికుల స్తూపానికి పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. అనంతరం 1ఈఎంఈ సెంటర్‌లో దళాలు, శిక్షణార్థులకు, పౌర సిబ్బందికి స్ఫూర్తిదాయకమైన సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో మిలటరీ అధికారులు, 1ఈఎంఈ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం లేబాకు నారాయణ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని ఆశ్రయ్ ఆకృతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ ఎల్ విజయకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సైడ్ ఇవ్వలేదని జర్నలిస్టుపై దాడి

స్నేహితుడితో కలిసి బీజేపీ నేత కుమారుడి నిర్వాకం
కేసు నమోదు చేయాలని కోరినా.. పట్టించుకోని సీఐ

గాయపడిన కృష్ణారెడ్డి

సిటీబ్యూరో, జూలై 8 (నమస్తే తెలంగాణ): మద్యం తాగి వాహనం నడపడమే కాక.. సైడ్ ఇవ్వలేదన్న సాకుతో ఓ సీనియర్ జర్నలిస్ట్‌పై ఇద్దరు దాడి చేశారు. ఇష్టారీతిన మొహంపై పిడిగుద్దులు గుద్ది పారిపోయారు. బోయిన్‌పల్లిలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగితే.. బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. వెలుగు దినపత్రికలో స్పోర్ట్స్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణారెడ్డి శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో.. కంటోన్మెంట్ బీజేపీ నేత భానుక నర్మదా మల్లికార్జున్ కుమారుడు సూరజ్, అతడి స్నేహితుడు మద్యం తాగి కారులో వేగంగా వస్తున్నారు. బోయినపల్లి సెంటర్ పాయింట్ వద్దకు చేరుకోగానే కారుకు సైడ్ ఇవ్వలేదన్న సాకుతో కృష్ణారెడ్డిపై పిడిగుద్దులు కురిపిస్తూ దాడి చేశారు. ఇదే విషయమై శనివారం ఉదయం 11 గంటలకు బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. అయితే, నిందితులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి మాట్లాడాల్సిన పోలీసులు.. వారికి రాజకీయ నేపథ్యం ఉండటంతో కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. కాగా, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(హెచ్‌యూజే- టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఈ దాడిని ఖండించింది. ఇకనైనా పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని హెచ్‌యూజే అధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యదర్శి జగదీశ్వర్ డిమాండ్ చేశారు.

కారుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

హిమాయత్‌నగర్, జూలై 8: ప్రమాదవశాత్తు చెట్టు కూలి.. పార్కు చేసి ఉన్న కారుపై పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన సోమవారం హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం సమీపంలో జరిగింది. ఓ చెట్టు విరిగి పార్కింగ్ చేసి ఉన్న కారుపై పడిపోవడంతో స్వల్పంగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న కాంగ్రెస్ నేత జి.రామన్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించాడు. కూలిన చెట్టును తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిమాయత్‌నగర్ డివిజన్‌లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక.. కుమారుడి బలవన్మరణం

కుత్బుల్లాపూర్, జూలై 8: తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక కొడుకు ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. జీడిమెట్ల డివిజన్ ఎంఎన్ రెడ్డినగర్‌కు చెందిన బాలయ్య తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి ఉంటున్నాడు. బాలయ్య భార్య ఇటీవలే మృతి చెందింది. ఆదివారం బాలయ్య తన పెద్ద కుమారుడైన గణేశ్‌ను వెంటబెట్టుకొని యాదగిరిగుట్టకు వెళ్లాడు. అతడి చిన్న కుమారుడు శ్రీనివాస్(25) ఇంట్లోనే ఉంటానని చెప్పడంతో అతడిని తీసుకెళ్లలేదు. కాగా, మధ్యాహ్నం సమయంలో ఫోన్ చేయగా శ్రీనివాస్ లిఫ్ట్ చేయలేదు. దీంతో స్థానికంగా ఉండే ఓ వ్యక్తికి ఫోన్‌చేసి చూడమని చెప్పారు. అతడు ఇంటికి వచ్చి చూడగా తలుపులు వేసి ఉన్నాయి. ఎంత పిలిచినా పలకడం లేదని సమాచారం ఇచ్చాడు. శ్రీనివాస్ స్నేహితులకు సమాచారమిచ్చారు. వారి వచ్చి కిటికీలోంచి చూడగా.. ఇంట్లో తన తల్లి చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. తల్లి చనిపోయిన నాటి నుంచి శ్రీనివాస్ మనోవేదనతో ఉన్నాడని, తల్లి మరణం జీర్ణించుకోలేకపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన.. ప్రభుత్వ టీచర్ అరెస్ట్

గోల్నాక, జూలై 8: విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ కథనం ప్రకారం.. గోల్కొండ నివాసి వెంకటేశ్ (60) గత ఎనిమిదేండ్లుగా అంబర్‌పేట సీపీఎల్‌లోని లకోటియా ప్రభుత్వ పాఠశాలలో గణితం బోధిస్తున్నాడు. ఆ పాఠశాలలో ప్రేమ్‌నగర్‌కు చెందిన ఇద్దరు బాలికలు (11) 6వ తరగతి చదువుతున్నారు. ఆ బాలికల పట్ల వెంకటేశ్ అసభ్యంగా ప్రవర్తించాడు. బాలికలు ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులతో చెప్పడంతో వారు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంకటేశ్‌పై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీబీపీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ రాజీనామా చేయాలి

కుల వేధింపుల వల్లే ఎస్ఐ మృతి
కాంగ్రెస్ పాలనలో దళితులకు రక్షణ లేదు: వడ్లమూరి కృష్ణస్వరూప్

రవీంద్రభారతి, జూలై 8: కుల వేధింపుల కారణంగా మృతి చెందిన దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ మరణానికి బాధ్యత వహిస్తూ సీఎం, డీజీపీ తమ పదవులకు రాజీనామా చేయాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సర్కిల్ ఇన్‌స్పెక్టర్, స్టేషన్ సిబ్బంది కుల వేధింపులకు గురిచేస్తున్నారంటూ జిల్లా ఎస్పీ, రాష్ట్ర డీజీపీకి మృతుడు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లే నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ చనిపోయారని కృష్ణస్వరూప్ ఆరోపించారు. ఎస్ఐ మరణానికి బాధ్యులైన స్టేషన్ సీఐ జితేందర్‌రెడ్డి, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే వారిని విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి పాలనలో దళితులకు రక్షణ లేదన్నారు. ఎస్ఐ మృతిని తట్టుకోలేక అతడి మేనత్త కూడా చనిపోయిందన్నారు. రాష్ట్రంలో కుల వేధింపులకు గురువుతున్న బాధితులు చనిపోవద్దని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో బీరం సతీశ్ కుమార్, ఎం.ప్రవీణ్, ఇటికాల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం



★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★NSV Project Water Proofing: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో 10 సంవత్సరాల గ్యారెంటీతో చేయబడును. 9618121518. NT-326021

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 7 జులై-అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్-చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్-కాశీయాత్ర, 10 డిసెంబర్-రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★బిగ్ వెంచర్ 75 ఎకరా గేటెడ్ కమ్యూనిటీ రిసార్ట్ ఫామ్ ప్లాట్స్, నియర్ యాదాద్రి ఆలేర్ ఓన్లీ 6 లాక్స్ ఫామ్‌ప్లాట్స్ రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★2 వేలకే గజం.. ప్లాట్స్... యాదగిరి గుట్టకి 6 కి||మీ|| - అన్ని డెవలప్‌మెంట్స్‌తో.. 12 ప్లాట్స్ కలవు. కాటేజెస్/ గెస్ట్ హౌజ్/ ఇల్లు కట్టుకోవచ్చు.. స్పాట్ రిజి. Cont: 8008091512 NT-325875

FLAT FOR SALE

★39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

WANTED

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME

★I, NANDI URMILA, W/o. Telu Pruthvi Raj, previously Called TELU URMILA, R/o. H.No. 10-6-9/1, Rd.No. 15, Brindavan Colony, Lingojiuda, Saroornagar, RR-35, TS., hereby inform that My Old Name was TELU URMILA. Now I Changed My Name as NANDI URMILA for all purpose. NT-326024

★I, GAGIKOTI CHARANYA, D/o. Gagikoti Sridhar, R/o. H.No. 24-24, Rangareddy Nagar, Gandhinagar, Quthbullapur, Hyd-55, hereby inform that My Old Name as per Aadhar "GAGIKOTI CHERISHMA", My actual Name was "GAGIKOTI CHARANYA" and Date of Birth 28-09-2009 as per Birth Certificate and Educational Certificates and both Names are belong to me. NT-326023

CHANGE OF NAME

★I, AVINASH BHARGAV KOMPALLI, C/o. K. Prasanna Lakshmi, R/o. Flat No. 424, Matrix Orchids, Venkat Reddy Colony, Serlingampally, R.R. Dist., T.G-500 019, have the Name VENKATA SAI AVINASH BHARGAV KOMPALLI in My Old Passport and I am Changing My Name to AVINASH BHARGAV KOMPALLI as per My Aadhar Card for all future purpose, vide affidavit Dt: 2nd July, 2024 sworn before Notary at Hyderabad. NT-326120

★I, PUNEET SHARMA, S/o. Shyam Sunder Sharma, R/o. 21-7-789, Ghansi Bazar, Hyderabad-500 002, here in after Change My Name as PUNIT SHARMA for all purposes. NT-02609

★I, AELLAMULA ANDALU, also known as ALLEMLA LAXMI, W/o. A Kondaiah, R/o. Gopalapuram, Vallala Village, Shaligourarm Mandal, Nalgonda District, Telangana-508 210, declare that AELLAMULA ANDALU and ALLEMLA LAXMI both Names belongs to same person. NT-11411

★I, VEDANT GHONGADE, S/o. Sunil Kumar Ghongade, R/o. Flat -619, Block-C, ARK Towers, Mayuri Nagar, Miyapur, Hyderabad, Rangareddy-500 049 (Telangana), Changed My Name as VEDANT SUNIL GHONGADE for all purposes. NT-339534

★I, ANGALAMMA, Mother of Rachuri Thirupathi, Service No. 2615711F, Rank-NK, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S.-500 030, declares that I have Changed My Name from ANGALAMMA to RACHURI ANJALAAMMA and also My DOB was mentioned wrongly as 01-06-1957 instead of My Correct DOB as 20-02-1959, vide affidavit Dated 22-06-2024. NT-326119

★I, RACHURI THIRUPATHI, Service No. 2615711F, Rank-NK, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kis-mathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S.-500 030, declares that in My Army Records My Daughters Name was wrongly mentioned as AAGHANYA J instead of her Correct Name RACHURI AAGHANYA, vide affidavit Dated 06-07-2024. NT-326119

★I, RACHURI THIRUPATHI, Service No. 2615711F, Rank-NK, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S.- 500 030, declares that in Army records by Son Name was wrongly mentioned as ARNAV J instead of his Correct Name RACHURI ARNAV, vide affidavit Dated 06-07-2024. NT-326119

★I, NAGAIAH, F/o. Rachuri Thirupathi, Service No. 2615711F, Rank-NK, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S.-500 030, declares that I have Changed My Name from NAGAIAH to RACHURI NAGANNA DHOBI, vide affidavit Dated 22-06-2024. NT-326119

★I, J PUSHPAVATHI, Spouse of Rachuri Thirupathi, Service No. 2615711F, Rank-NK, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S.-500 030, declares that I have Changed My Name from J PUSHPAVATHI to RACHURI PUSHPAVATHI, vide affidavit Dated 22-06-2024. NT-326119

LOST

★I, BALASANKULA HARSHITHA, D/o. Udaya Bhaskar Rao Balasankula, R/o. 1-21-285, Ramachandraiah Colony, West Venkatapuram, Alwal (M), M-M Dist., has Lost My Original Passport No. X3128455, while travelling from My house i.e., Ramachandraiah Colony to Alwal. If anyone found, please Call: 7021264989. NT-325876

★I, M.MANJULA, D/o. M Srinivas Yadav, R/o. H.No. 8-2-674/2/B/4/18, Road No. 13, Banjara Hills, Khairatabad, Banjara Hills, Khairatabad, Hyderabad, Telangana-500 034. I have Lost Original Sale Deed Document No. 9940/1999, while house shifting. If found, pls. Contact me on: 9348347254. NT-325876

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
: 9182777202 | : 9182777126 | : 9182777805
: 9182777806 | : 9182777204
, E.C.I.L: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | : 9182777205